# జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గరికె దివ్యతేజ

- జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు
- విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో పలువురు ప్రముఖుల అభినందనలు

5



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 21 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# టీఎంసీ దాడులు ఆపండి..

- ప్రభుత్వానికి ఆర్ఎంపీ సమానత్వ సంఘం ప్రతినిధులు దాసరి నరేష్, పరికపల్లి శ్రీనివాస్ డిమాండ్
- దాడులు కొనసాగిస్తే ఆందోళన తప్పదని హెచ్చరిక
- ప్రజాప్రభుత్వంలో ఆర్ఎంపీలను ఆదుకోవాలని వినతి
- పందిళ్ల పల్లి అల్లం గార్డెన్‌లో ఘనంగా జరిగిన మధిర నియోజకవర్గ సమావేశం



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఆర్ఎంపీలపై వరుసగా జరుగుతున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టీఎంసీ) దాడులను వెంటనే నిలిపివేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం కోసం పనిచేస్తున్న తమపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నరేష్, తాళ్లూరి నరసింహారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం మధిర నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామం మిగతా 2లో..

# విభజన విధానాలను బిజెపి విడనాడాలి

- ఖమ్మం మేయర్ నీరజ

2



### సోనియా, రాహుల్‌పై ఈడీ కేసులు..

# రేవంత్ విహార యాత్రలకు అర్ధమేంటి..?

- ఎమ్మెల్సీ కవిత విమర్శలు
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

3






# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం

- మరో విభజనకు బిజెపి కుట్రలు...నేడు ముస్లింలు... రేపు క్రిస్టియన్లు టార్గెట్..
- సంఘటిత ఉద్యమాల ద్వారానే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి..
- పలు పార్టీల, ప్రజాసంఘాల నాయకుల పిలుపు..

4

# విభజన విధానాలను బిజెపి విడనాడాలి

- ఖమ్మం మేయర్ నీరజ









**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

విభజన విధానాలను బిజెపి విడనాడాలని, ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల విధానాలను తిప్పి కొట్టాలని నగర మేయర్ పునకొల్లు నీరజ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. బిజెపి విధానాలను నిరసిస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరం33,34 డివిజన్లో కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమం సాదే శంకర్, బెజడం సత్యనారాయణ (మాజీ కౌన్సిలర్), నల్లపు శ్రీనివాస్ వారి సారథ్యంలో నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాలు జరిగాయి. గాంధీ బొమ్మ సెంటర్ నుండి ర్యాలీలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న నీరజ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పెర సరిత ఉపేందర్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, గజ్జల లక్ష్మి వెంకన్న , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే లతీఫ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు అర్వపల్లి శివ, యేసుబోయిన శ్రీశైలం, వెన్న పండు, బాలిని శ్రీనివాస్, పత్తికొండ శ్రీనివాస్, తోళ్ల కుటుంబరావు, బుర్లె లక్ష్మీనారాయణ, గెల్లా కృష్ణవేణి, మంగ, బొమ్మ గాని సైదులు, ఎస్.కె. రజ్జి, మరియు డివిజన్ ముఖ్య నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

# టీఎంసీ దాడులు ఆపండి..

(మొదటిపేజీ తరువాయి..)

వద్ద అల్లం గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఆర్ఎంపీలను ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులపైన, అసాంఘిక శక్తులపైన చేసినట్టుగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆర్ఎంపీల క్లినిక్‌పై ఇండ్లపై దాడులు చేస్తోందని అన్నారు. గత వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్ఎంపీలకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఆర్ఎంపీలకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారని, దురదృష్టవ శాత్తూ నాడు వైఎస్ఆర్ చనిపోవడంతో ఆర్ఎంపీలకు అన్యాయం జరిగిందన్నారు. అందుకే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ఎంపీలను ఆదుకునేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి ఆర్ఎంపీలు ప్రతీ గ్రామాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని కాంగ్రెస్ వైపు ప్రజలు మళ్లేలా కృషిచేశామని గుర్తుచేశారు. ఒకరిద్దరు చేసిన తప్పులను బూచిగా చూపుతూ యావత్ ఆర్ఎంపీలపైనా దాడులు చేయడం బాధాకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే తక్షణమే టీఎంసీ దాడులు నిలిపివేయాలనీ, ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆర్ఎంపీలకు ప్రాతినిధ్యం కల్పించాలని,









నిరుపేద ఆర్ఎంపీల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రతీ ఆర్ఎంపీకి ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీలు ప్రమాదవ శాత్తూ చనిపోతే వారి కుటుంబాలకు రూ. 10లక్షల ఆర్థిక సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. పలు రకాల డిమాండ్లపై త్వరలోనే రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ బాధలు చెప్పుకుంటామనీ, అప్పటికీ దాడులు ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్ల ఎదుట ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు అన్నారపు నాగేశ్వరరావు, మద్రి నరేష్, ఇలాసాగరపు ప్రసాద్, తుప్పతి శ్రీనివాస్, మారుతి సంపత్, కవిడ ఉపేందర్, కాకటి కరుణాకర్, నారపోగు వీరభద్రం, షేక్ సిద్దూ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ ఆత్మీయ విందు భోజనం చేశారు.

# సిద్ధార్థ ఆరోగ్య దీక్షలో భాగస్వామ్యం అవుదామా

- ఆరోగ్య సమాజం నిర్మిదాం
- ప్రకృతి వైద్యులు డా.పీసీ వీరస్వామి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రపంచం చాలా వేగంగా పరిగెడుతుంది. శరీరక శ్రమ కు చాలా దూరంగా డిజిటల్ కు దగ్గర ఉంటున్నాము. ఈ పరిస్థితి లో మనం ఆరోగ్యం గురించి ఆలోచించడం, జాగ్రత్త లు తీసుకోవడానికి టైమ్ కేటాయించి ఆలోచనలు తగ్గినవి.గతం తో పోలిస్తే ఆధునిక వైద్య విధానం అనేక మార్పులు, పరిజ్ఞానం పెరిగినవి. వాస్తవానికి ప్రజల అనారోగ్యం సమస్యలు బాగా తగ్గిపోవాల్సి ఉంటుంది. కానీ రోజురోజుకు కొత్త, కొత్త జబ్బులు వస్తున్నాయి, ఉన్న జబ్బులు పెరుగుతున్నాయి.వైద్యం పెద్ద వ్యాపారం కేంద్రం గా భరత్ మారింది. నానాటికి ప్రజల ఆరోగ్యం తో మెడికల్ వ్యాపారం చేసే వ్యాపారస్తులకు బలే మంచి రోజులుగా మార్చుకొన్నారు.అవుకు పుండు కాకికి బలే సరదా అలాగే ఆహారం కూడా. ప్రభుత్వల మరియు మెడికల్ వ్యాపారస్తుల, వ్యవహారం గా కూడ ఇలాగే ఉంది. ప్రకృతి ని సరిగా అర్ధం చేసుకున్నారు మన పూర్వీకులు నేటితో పోలిస్తే చాలా ఆరోగ్యం గా ఉన్నారు. ఎక్కువ కాలం జీవించడం జరిగింది.ఆనాడు ఇంతగా సైన్స్ అభివృద్ధి చెందలేదు. ఐనా చాలా ఆరోగ్యం ఎక్కువ కాలం జీవించారు, హాస్పిటల్ లు అందుబాటులో లేవు. ఆనాటి తో పోలిస్తే నేడు జబ్బులు పెరిగినవి, మానవుని జీవన ప్రమాణం తగ్గింది.ప్రకృతి లోని పంచభూతాలకు అనుగుణంగా జీవించడం, ప్రకృతి మాత ఆదేశాల ను నిర్లక్ష్యం చేయడం అనారోగ్యంకు ఒక కారణం.మరో కారణంలు మొత్తాదుకు మించిన యాంటీ బాయాటిక్స్, స్టేయరెడ్స్ వాడకం. చికిత్స, నివారణ మార్గలు గురించి సరైన అవగాహన లేకపోవడం తో ఈసమస్యలు.భూమి మీద మూడు వంతులు నీరు ఉన్నట్లే మానవుని శరీరం లో కూడా మూడు వంతులు నీరు ఉన్నది. దాన్ని బ్యాలెన్స్ చేయడం. ప్రకృతి సహజమైన ఆహారం తీసుకోకపోవడం,మానవులతో పాటు జీవిస్తున్న మిగిలిన జీవులను వాటి జీవన విధానం ను సరిగా పరిశీలించకపోవడం. అర్ధం చేసుకోని ఆచరించకపోవడం లాంటి తప్పిద్దాలు అనేక ఉన్నాయి.

### పంచాభూతాలే వైద్యులు

ప్రకృతి లోని పంచాభూతాలకు అనుగుణంగా జీవించడం ఎలా?

1సరైన, సరిపడా ఆహారం తీసుకోవాలి, 2.సరైన, సరిపడా నీరు త్రాగాలి 3.సరైన, సరిపడా గాలి తీసుకోవాలి 4.సరైన, సరిపడా వెలుతురు లో ఉండాలి 5.సరైన, సరిపడా నిద్ర, విశ్రాంతి ఉండాలి.ఈ పంచ కార్యాలు నిర్వస్తే నే పంచాభూతాలను సరిగా అర్ధం చేసుకొని ప్రకృతి సహజం జీవించడమే కాదు, సంపూర్ణమైన ఆరోగ్యం ను పొందుతాము.



### మన కోసం ప్రారంభమైన దీక్ష

తెలుగు రాష్ట్రాలాల్లోని ప్రజలు సంపూర్ణమైన ఆరోగ్యం పొందాలనే దృఢ సంకల్పం తో సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆరోగ్య దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఏప్రియల్ 7న ప్రపంచ ఆరోగ్యదినోత్సవం మొదలుకొని మే 12న బుద్దా పౌర్ణమి వరకు దీక్ష కొనసాగుతుంది. ప్రకృతి ప్రేమికులు, కాళోజీ అవార్డు గ్రహీత కవి డాక్టర్ జయరాజు ఇంటివద్ద అయన ముఖ్య అతిధిగా ప్రారంభించారు. దీక్ష లో ఉదయం యోగ, సాయంత్రం మెడిటేషన్ ఉటుంది. ఈ నాలుపది రెండు రోజు ప్రకృతి సహజమైన ఆహారం తీసుకుంటూ పంచాభూతాలకు అనుగుణంగా జీవించడం జరుగుతుంది.వీటిని ప్రత్యేకమైన డ్రస్ కోడ్ తో నిర్వహిస్తున్నారు. తెల్లటి లాల్చి, పైజాం. మెడలో మెరూన్ కలర్ టవల్ దారించి ఉండాలి.సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాలి. అనేక పద్ధతులతో సిద్ధార్థ ఆరోగ్యదీక్ష ప్రారభించాబడింది. ప్రతిరోజు ప్రకృతి వైద్యులు, ఆయుర్వేదిక్, అక్యుపంచర్, వైద్యులు వీరిని పర్యేక్షిస్తారు. దీన్ని మన నిత్య జీవితం లో ఓ భాగంగా కొనసాగించాలని నిర్వహికులు అకాంక్ష.

# క్రీస్తు ప్రేమ శాశ్వత మైనది..

- రెవ.పాదర్ టి.ఆంతోని
- అంబరాన్ని తాకిన క్రీస్తు పునరుత్థాన దివ్య బలి పూజ
- వందలాదిగా తరలి వచ్చిన సంఘ సభ్యులు
- ప్రత్యేక ఆకర్షణగా క్రీస్తు పునరుత్థాన సెట్టింగ్







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సమస్త ప్రజల పాపాలను పరిహరించడానికి గాను మనిషి కుమారునిగా జన్మించిన యేసుక్రీస్తు శిలువ శ్రమలను భరించి తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి సమాధిలోనుండి సజీవునిగా తిరిగి లేచిన రోజును ఈస్టర్ డేగా ప్రపంచ మంతా ఘనంగా జరుపుకుంటారని ఖమ్మం గుట్టల బజార్ లోని సెంట్ జోసెఫ్ కో కేథడ్రల్ చర్చి విచారణ గురువులు రెవ.తలపనేని ఆంతోని అభిప్రాయపడ్డారు. ఖమ్మం గుట్టల బజార్ లోని సెంట్ జోసెఫ్ కో కేథడ్రల్ చర్చిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈస్టర్ వేడుకలు అంబరాన్ని తాకాయి. వందలాది మంది ఆర్‌సీఎం సంఘ సభ్యులైన క్రైస్తవులు హాజరైన ఈ వేడుకలకు విచారణ గురువులు రెవరెండ్ తలపనేని అంతోని, సిస్టర్స్ బ్రదర్స్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక దివ్య బలిపూజ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు తలపనేని ఆంతోని మాట్లాడుతూ... ఈస్టర్ డే అనేది క్రైస్తవ క్యాలెండర్‌లో ముఖ్యమైన రోజు అన్నారు. యేసుక్రీస్తు పునరుత్థానాన్ని గుర్తుచేసుకుంటూ ఈ మహా వేడుకను ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకుంటారని విచారణ గురువులు ఆంతోని గుర్తు చేశారు. పవిత్ర బైబిల్‌లో యేసుక్రీస్తు పునరుత్థానానికి దారితీసిన, అనుసరించే సంఘటనలను వివరిస్తుందని తెలిపారు. యేసు క్రీస్తు తాను ముందుగా చెప్పినట్టుగానే శిలువపై మరణించిన మూడో నాడు సమాధినుండి సజీవునిగా లేచిన మహా పుణ్యదినాన్ని ఈస్టర్ వేడుకగా ప్రపంచ క్రైస్తవులు అత్యంత విశ్వాసంతో, భక్తితో, ఆనందంగా జరుపుకుంటారని టి.ఆంతోని తెలిపారు. పవిత్ర బైబిల్ క్రైస్తవ విశ్వాసులకు గొప్ప, శక్తివంతమైన ప్రేరణ అందిస్తుందని ఆంతోని తెలిపారు. ఈస్టర్ వేడుకను ఒక సారి గుర్తు చేసుకుంటే... గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు శిలువ వేయడంతో ప్రారంభమవుతుందనీ, నాటి అధికారులచే దైవదూషణ, రాజద్రోహానికి పాల్పడ్డాడని ఆరోపించిన తరువాత, యూదయ రోమన్ గవర్నర్ పొంతి పిలాతు యేసుకు మరణశిక్ష విధించిన సందర్భాలను గుర్తు చేశారు. అందుకే యేసు క్రీస్తు శిలువపై అనుభవించిన శ్రమలను, ఉపవాస దీక్షలకు గుర్తుగా క్రైస్తవులు సైతం ఈస్టర్ పండుగ వరకూ ఉపవాస దీక్షలతో నిష్టగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలతో తమను తాము తగ్గించుకుని క్రైస్తవ జీవితంలోని మధురానుభూతి ని పొందుతారని అన్నారు. యేసు క్రీస్తు తాను అన్యాయమైన తీర్పుకు గురై ఆనాడు కొరడాలతో కొట్టబడ్డాడు, ఎగతాళి చేయబడ్డాడు, అతనిని శిలువ వేయబడి చనిపోయిన మూడో రోజున సజీవుని గా లేచిన రోజుకు గుర్తుగా ఈస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. కాగా ఈస్టర్ వేడుల్లో భాగంగా ఖమ్మం గుట్టల బజార్ లోని సెంట్ జోసెఫ్ కో కేథడ్రల్ చర్చి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యేసుక్రీస్తు పునరుత్థాన సెట్టింగ్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది. తెల్లవారు జామున మూడున్నర వరకూ దివ్యబలిపూజను పాదర్ ఆంతోని ఘనంగా నిర్వహించారు.





## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- తల్లాడ మండలం రంగం బంజర ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగనాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర





హన్మకొండ, కెరటం న్యూస్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఏప్రిల్ 27న ఎల్కతుర్తి, హనుమకొండ లో జరుగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగనాన్ని సందర్శించడం జరిగింది.ఈ సభ ఏర్పాటు, పార్కింగ్, స్టేజి తదితరులు పనులను పర్యవేక్షించారు. అనంతరం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ,27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సుమారు పది నుంచి పదిహేను లక్షల వరకు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు పాల్గొంటారు అని,కనీ వినీ ఎరుగని రీతిలో ఈ సభ జరుగుతుంది అని వద్దిరాజు పేర్కొన్నారు.అనంతరం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారి ఆహ్వానం మేరకు వారి నివాసం లో మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లు మాజీ ఎంపీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్‌పై ఈడీ కేసులు..

# రేవంత్ విహార యాత్రలకు అర్థమేంటి..?

- ఎమ్మెల్సీ కవిత విమర్శలు
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఈడీ కేసులు నమోదు చేస్తే...దేశ వ్యాప్తంగా ఆందోళనలకు ఆపార్టీ హైకామాండ్ పిలుపునివ్వగా సీఎం రేవంత్ రెడ్డి నోరు మెదప కుండా విదేశీ విహార యాత్రలో తిరుగుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఓప్రైవేట్ కార్యక్రమం లో పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రం ఖమ్మం వచ్చిన ఆమె, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి ఆయన క్యాంపు కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధి నాయకత్వం ఈడీ దాడులపై తీవ్రంగా పరిగణించగా సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మౌనం వహించడం వెనకాల ఉన్న ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏఒక్కటీ అమలు చేయలేదని,కేవలం మాటల గారడీ తో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తో పాటు ముగ్గురు మంత్రులు ఉండికూడా ,వడగండ్ల వాన ఈదురు గాలుల వల్ల పంటలు దెబ్బతిన్నా రైతాంగాన్ని ఆదుకోలేక పోయారన్నారు. కనీసం పంటలు దెబ్బతిన్నా ప్రాంతాల్లో పరిశీలించి అన్నదాతలకు ఓదార్పు ను ఇవ్వలేక పోయారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యం తడిసి ముద్దయ్యి పోగా,మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్ట పోయారని ముఖ్యమంత్రి కి రైతులగోసా పట్టడం లేదన్నారు. జపాన్ పర్యటన లో ఉన్న ముఖ్యమంత్రి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా విదేశి యాత్రలు సాగిస్తున్నారని దుయ్యబట్టారు. వర్షాల వల్ల పంటలు దెబ్బ తిన్నా ప్రతి ఎకరానికి రూ.20 వేలు నష్ట పరిహారం చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు లు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడం, ప్రజా ఉద్యమాలు చేపట్టడంలో ...ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం లో దారుణమని విమర్శించారు. వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే లు మదన్ లాల్,మాలోతు కవిత తదితరులు పాల్గొన్నారు.

**పువ్వాడ,ఆర్జేసి ల పరామర్శ...**

ఇటీవల కాలు ఫ్యాక్చర్ తో అనారోగ్యం పాలైన పువ్వాడ విజయ లక్ష్మీ,పువ్వాడ నాగేశ్వరరావు దంపతుల స్వగృహానికి వెళ్ళి కవితతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. అలాగే బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఎస్ బిఐటి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ(ఆర్జేసి) ఇంటికి వెళ్లి ఆమె పరామర్శించారు.

**ఘన స్వాగతం...**

ఖమ్మంలో వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ,బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.

# దంచికొడుతున్న ఎండలకు విలవిల్లాడుతున్న కార్మికులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు అధికారులు పని వేళలు మార్చాలని టీయుసీఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు ఆదివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో కిన్నెర నారాయణ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం (టి యు సిఐ అనుబంధం) ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో- కాంట్రాక్ట్ (సీతయ్య కిషోర్) దగ్గర పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు నెలలు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుంటే అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపించారు రోజురోజుకు పెరుగుతున్న వేసవి ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతునారు, వారికి మజ్జిగ ప్యాకెట్లు, టోపీలు ఏర్పాటు చేయాలని వారు కోరారు, కావున పనివేళలో ఉదయం ఐదు గంటల నుంచి 10 గంటల వరకు మార్పు చేయాలని కోరుతున్నాం, అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని అవార్డుల కోసం పని చేపిస్తున్నారు తప్ప కార్మికుల ఆరోగ్యాల , పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) గా ప్రశ్నిస్తున్నాం. ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మొత్తుకుంటున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకు. పని వేళలు మార్చినంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా ? అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులు చిన్న చూపు. ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలి. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి కార్మికుల ఆరోగ్య దృష్ట్యా పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరుకుంటున్నాం. ఖమ్మం కార్పొరేషన్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులక ఐదు నెలల జీతాల కోసం అధికారులకు విన్నవించుకున్న ఈనాటి వారికి జీతాలు రావడం లేదు వారు వాపోయారు నెలలకు పైగా వేతనాలు చెల్లించకుండా అధికారులు కనీసం స్పందించడం లేదు కాంట్రాక్టర్లు అధికారులు పెడ చెవిన పెడుతున్నారు వెంటనే వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల కాంట్రాక్టు కార్మికులందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాను ఈ సమావేశంలో కాంతయ్య ప్రసాదు నాగరాజు సంగమ్మ శిరీష కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు శ్రీ తుమ్మల యుగంధర్ గారు స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పాకలపాటి విజయ నిర్మల శేషగిరి గారి తో కలసి సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 42వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు కొప్పుల విజయలక్ష్మి గారి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు.ఖాదర్ బాబా, ఆశ్రిఫ్,వడివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, సామద్, కుమ్మరినరేష్, మహబూబ్, గౌస్, షోకత్, మైబు, ముజైద్, అశోక్, నాగేంద్ర కుమార్,చక్రి, రషీద్, రమేష్, రాంబాబు, రాజీ,సురేష్,నిర్మల, పర్వీన్, నసీమ,పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం

- మరో విభజనకు బిజెపి కుట్రలు...నేడు ముస్లింలు... రేపు క్రిస్టియన్లు టార్గెట్..
- సంఘటిత ఉద్యమాల ద్వారానే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి..
- పలు పార్టీల, ప్రజాసంఘాల నాయకుల పిలుపు..







ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకమని , దేశంలో మరో విభజనకు బిజెపి కుట్ర పన్నుతోందని , వక్ఫ్ సవరణ చట్టం పేరుతో ముస్లింలను టార్గెట్ చేసిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయనుందని, సంఘటిత ఉద్యమాల ద్వారానే దీనిని మనం తీపి కొట్టాల్సిన అవసరం ఉందని పలు పార్టీల నాయకులు , ప్రజా సంఘాల బాధ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఖమ్మం కమిటీ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. తొలుత జమాతే ఇస్లామీ హింద్ నాయకులు మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే ఊపిరి అని , కేంద్రంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం కాబట్టి ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే అంతవరకు ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ తలపెట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పీఠికను చదివి, వినిపించి , దాని స్ఫూర్తిని కాపాడుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గతంలో ముస్లిం మైనార్టీల లక్ష్యంగా తీసుకువచ్చిన సి ఏ ఏ, ఎన్ఆర్సి లకు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని గుర్తు చేస్తూ మత స్వేచ్ఛను హరిస్తున్న వంటి వక్ఫ్ సవరణ చట్టం తో మరోసారి బిజెపి ప్రభుత్వం మతకలహాలను రెచ్చగొట్టాలని చూస్తోందనీ ఆరోపించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర మతసామరస్యం కోసం అని , వక్ఫ్ సవరణ చట్టం కు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ మద్దతు ఇవ్వటమే కాకుండా సంఘీభావం కూడా తెలుపుతుందని స్పష్టం చేశారు. సిపిఐ జాతీయ నాయకులు బాగా హేమంతరావు మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీస్తూ వారి మత స్వేచ్ఛ హక్కులను కాలరాసే ఈ వక్ఫ్ చట్టం ప్రమాదకర చట్టమని అభివర్ణించారు. ప్రజాస్వామిక , లౌకిక ,మేధావి వర్గాలు సంఘటితంగా దీనిని వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. లేకుంటే మరింత ప్రమాదకరమైన చట్టాలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చే క్రమంలో ఒక్కో అడుగు వేస్తోందని, దీనిని గమనిస్తూ ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జగదీష్ , కాంగ్రెస్ నేత, మస్జిద్ ఏ ఆయేషా (సదర్) ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రషీద్, ప్రజాపంథా మాస్ లైన్ కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు , సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం. సుబ్బారావు , తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ కెవి కృష్ణారావు, పి డి ఎస్ యు నాయకులు ఆజాద్ , గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్ లు మాట్లాడుతూ... వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం, ఈ చట్టం రద్దయేంతవరకు నిర్వహించే ప్రతి పోరాటం లో పాల్గొంటామని హామీ ఇచ్చారు. ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ.. దేశ విభజనకు కారణం గాంధీ , నెహ్రూ అంటూ నిత్యం ఆరోపించే బిజెపి, ఆర్ఎస్ఎస్ లు మరోసారి దేశ విభజనకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సవాస్కర్ ద్వి జాతి సిద్ధాంతమే దేశ విభజనకు దారి తీసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని , ఆదాని, అంబానీలకు ఈ భూములను అప్పగించే క్రమంలో వక్ఫ్ సవరణ చట్టం ను ప్రవేశపెట్టారని విమర్శించారు.

ఉత్తర భారతదేశం , దక్షిణ భారతదేశం విభజన వాదాన్ని కూడా బిజెపి ఒక పన్నాగం మొదలు పెట్టిందని , నేడు ముస్లింలను టార్గెట్ చేసిన బిజెపి ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే సంఘటిత ఉద్యమాల ద్వారానే ఇటువంటి చట్టాలను తీపి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం యూనిట్ బాధ్యులు మహమ్మద్ అసద్. మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ప్రతిపక్షంలో కూర్చున్న నేటి బిజెపి ఆనాడు వక్ఫ్ బోర్డు బలోపేతం చేసే సవరణలకు మద్దతు పలికిందని గుర్తు చేస్తూ నేడు రాజ్యాంగం , ప్రజాస్వామ్యం కు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను రూపొందించడం వెనుక కుట్రలను నిషితంగా పరిశీలించాలన్నారు.

మరో ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సభ్యులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ మాట్లాడుతూ.. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ఇచ్చిన సలహాలు, సూచనలను పైన నివేదిస్తామని, దేశవ్యాప్త కాలమాన పరిస్థితులను గమనిస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రణాళికబద్ధ కార్యాచరణ ప్రకటిస్తుందని స్పష్టం చేస్తూ ఈనెల 30వ తేదీన రాత్రి 9 గంటల ప్రాంతంలో పది నిమిషాల పాటు తమ తమ ఇళ్లల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి వక్ఫ్ సవరణ చట్టం 2025 పై నిరసన ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మరో సభ్యులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ..దేశంలో తొమ్మిది లక్షల ఎకరాల వక్ఫ్ భూమి, ఈ భూమిలో వెలసిన మదర్సాలపై కేంద్ర ప్రభుత్వ కన్ను పడిందని, దీనిని హస్తగతం చేసుకోవడంతోపాటు అంబానీ , ఆదానిల కు కట్టబెట్టే కుట్రలో భాగంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తీసుకొచ్చారని ఆరోపించారు. ఇది ప్రమాదకరమైన ధోరణి అని ముస్లింలకు మాత్రమే కాకుండా మిగతా వారికి కూడా ప్రమాద మేనని పేర్కొన్నారు.

### వక్ఫ్ చట్టంతో పాటు, ఆర్టీఐ చట్టం నిర్వీర్యం..

### కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి

### టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి..

వక్ఫ్ బోర్డు సవరణ చట్టం-2025 కేవలం ముస్లింలకు సంబంధించిన వ్యవహారంగా చూస్తే పొరపాటని, ఇప్పటికే ఆర్టీఐ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వక్ఫ్ చట్టాన్ని ఏ రకంగానైతే సవరణ చేస్తున్నారో సమాచార హక్కు చట్టంలోనూ సమూల మార్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. ఆర్టీఐ 2005 చట్టం స్థానంలో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) 2023ను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదీ ఎలాంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడాన్ని నిషేధిస్తుందన్నారు. పది పదేహేను ఏళ్లలో ఆర్టీఐ చట్టమనేదే లేకుండా పోతుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తులే ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కలిసి వచ్చే పార్టీలతో వివిధ సంఘాలతో ఉద్యమాలు పోరాటాలు సంఘటితంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఫ్తీ రవూఫ్ దివ్య గ్రంథం ఖురాన్ పఠనం , ముఫ్తీ జలాలుద్దీన్ దువా చేశారు. ఈకార్యక్రమంలో మౌలానా అబ్దుల్ సత్తార్ , లింగాల రవికుమార్ , భాష , పుల్లారావు , దండి భాస్కర్ , మహమ్మద్ సలాం , అశోక్ , కిషన్ నాయక్ , ఎంపీజే ఖాసీం , జే ఐ హెచ్ నాయకులు ఖలీల్ అహ్మద్ ఖాన్ , ముజీబ్ , కాంగ్రెస్ నాయకులు చోటే బాబా , తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గరికె దివ్యతేజ

- జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు
- విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో పలువురు ప్రముఖుల అభినందనలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో అఖిలభారత స్థాయిలో వెల్లడిరచిన ఫలితాలలో ఖమ్మం నగరానికి చెందిన గరికె దివ్యతేజ ఉత్తమ ర్యాంకు దక్కించుకుని తల్లిదండ్రుల కలలను నిజం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, నాగమణి దంపతుల ముద్దుల



కూతురు దివ్యతేజ చిన్ననాటి నుండే చదువుల్లో రాణిస్తూ అమ్మానాన్న కలల పంటగా ముందుకెళుతోంది. కాగా ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో ఏకంగా 5,237 ర్యాంకు సాధించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసి తన సత్తా చాటింది. ఈ నేపథ్యంలో



దివ్యతేజకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చదువుల తల్లికి పలువురు ప్రముఖులు తమ ఆశీస్సులు, అభినందనలు తెలిపారు. తాను చదువుల్లో మరింతగా ఎదిగి అమ్మానాన్న ఆశయాన్ని నిలబెడతానని ఈ సందర్భంగా గరికె దివ్యతేజ కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు.

# వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం

- 118 నెలలుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిపిఎం
- వేసవి కాలంలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి
- వైద్య బృందం చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి కళానిలయం వైద్య శిబిరాన్ని ఆదివారం 118వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఎం పార్టీ బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 118 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. 118 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6





గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వలన బోడేపూడి వైద్య శిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నదని బీపి, సుగర్, గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన రావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారా యణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి: కాంగ్రెస్ నేత అంబటి

**చింతకాని, కెరటం న్యూస్**

నిరుద్యోగ యువతీ యువకులకు సోమవారం ఉదయం 9 గంటల నుండి. మధిర రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న మెగా జాబ్ మేళాకు అధిక సంఖ్యలో యువతీ యువకులు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 21న మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు 5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా జరగనున్న మెగా జాబ్ మేళా మధిర



నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ప్రతినిధులు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే అందచేయనున్నారు. కావున చింతకాని మండలంలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసే మోడీ విధానాలు

- ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. శనివారం సుందరయ్య భవన్ లో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందు గా అమరజీవి యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రీకాంత్ కు ఘన నివాళి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు.పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు.భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతలగా ఉంటుందని మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. %=ూ=% సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్యేది రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా %=ూ=% ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , %=ూ=% ఈ రెండు కవలు పిల్లలు అని, %=ూ=% ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు జబ్బార్, దొంగల తిరుపతిరావు, మీరా సాహెబ్, బోడపట్ల సుదర్శన్, నాగులు మీరా, ఇమామ్, బద్రం, జె వెంకన్న బాబు, కె శ్రీనువాసురావు, బేగం , కుమార్ తదితరులు పాల్గొన్నారు